విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 19, డిసెంబరు 2023 4 పేజీలు

తుఫాన్ బాధిత గిరిజనులను ఆదుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల తుఫాన్‌తో నష్టపోయిన గిరిజనులకు నిత్యవసర సరుకులు అలాగే కూలిపోయిన గుడిసెలను తిరిగి నిర్మించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రకటించిన 2500 అలాగే కుటుంబంలో కుటుంబ యజమానిగా ఒక్కరే ఉంటే రూ.1000 ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే నెల్లూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు పూర్తిగా లబ్ధిదారులకు తుఫానుగు సందర్భంగా అందించాల్సిన నిత్యవసర సరుకులు నగదు అందించి సంబంధిత అధికారులు అక్విడెన్సు కూడా జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. నెల్లూరు నగర పరిధిలోని ఒకటవ డివిజన్ ద్వార తోపు కొండయ్య తోపు సుభానగర్లలో సుమారు 250 మంది కల్పించారు. వీఆర్వో నిర్లక్ష్యంతో ఇప్పటికి సరుకులు, నగదు అందకపోవడంతో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు స్పందించిన జేసి స్థానిక తాసిల్దార్‌తో మాట్లాడి ఇకనైనా స్వరాజ కీర్తన వారందరికీ సరుకులను అందించాలని సూచించారు. దీంతో స్పందించిన తాసిల్దార్ త్వరలో వారందరికీ తుఫాన్ బెనిఫిట్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుల సుబ్రహ్మణ్యం మహిళా అధ్యక్షు రాలు ఏ కుల లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు, పద్మ, సీనయ్య, స్థానిక నాయకులు లక్ష్మి, సుగుణ, ఆటో రాము మొదలగువారు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల అభీష్టమే ప్రభుత్వ లక్ష్యం-మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రైతులు, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తోటపల్లి గూడూరు మండలం విలుకానిపల్లి గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, వినాయకుని ఆలయాల నిర్మాణానికిశాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.అనంతరం విలుకానిపల్లి గ్రామంలో రూ. 5లక్షలతో నిర్మించిన సైడ్ కాలువలు, రూ. 40 లక్షలతో నిర్మించినబహుళ ప్రయోజన సౌకర్యం గల వ్యవసాయ ,గోడౌన్ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల అభీష్టం మేరకు టీటీడీ నిధులతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ.20 లక్షల టీటీడీ నిధులతో విలుకానిపల్లిలో మహాలక్ష్మి అమ్మవారు, వినాయకుని ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టా మని, వీలైనంత త్వరలోనే ఆలయ నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నా

2లో

మైనార్టీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మైనారిటీలకుఉన్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కాల రాస్తున్నాయని మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయ పడ్డారు. హక్కుల కోసం రాబోయే రోజుల్లో మైనారిటీ లందరూ కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక రంగం ఆఫీసులో మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మైనారిటీలకు ఇస్తున్న స్కాలర్షిప్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయగా, సబ్సిడీ స్కీంలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తినే తిండి పైన, కట్టుకునే బట్ట పైన కూడా ఆంక్షలు పెడుతుందన్నారు. హిజాబ్, హలాల్ అంటూ గోడవలు పెట్టి ముస్లిం మైనార్టీల పైన కేంద్ర దాడులకు పాల్పడుతుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారి ఇల్లు పైన బుల్డోజర్ ని పంపి ఇల్లు పగల గొట్టి బుల్ డోజర్ రాజకీయాలు చేస్తున్నారని ఇవి హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడుతూ హక్కుల కోసం రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు కూడా పోరాటం చేయాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మైనారిటీ స్కాలర్షిప్లు తిరిగి ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. మైనారిటీ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు జియావుల్ హక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని రద్దు చేస్తామని రాజ్యసభలో ప్రైవేటు బిల్లు పెట్టడం దుర్మార్గమైన చర్య అని దీనిని ప్రతి ఒక్కరు కలిసికట్టుగా అడ్డుకోవాలన్నారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హక్కులపై మాట్లాడకపోతే రాబోయే రోజుల్లో చాలా దుర్భరమైన పరిస్థితిలో మైనార్టీలు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నరేంద్ర మైనారిటీలు విద్యకు చాలా దూరంగా ఉన్నారని వారిని చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే బాధ్యత సమాజం,ప్రజా సంఘాలపై ఉందన్నారు. లాయరు షేక్ అమీదా మాట్లాడుతూ ముస్లిం యువకులు చాలామంది జైలులో మగ్గుతున్నారని వారందరికీ చట్టాల పైన అవగాహన చేసి నేరాలకి దూరంగా ఉంచేటట్టు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ జానీ భాష, షేక్ మునీర్, షేక్ నజీర్, షేక్ ఫయాజ్, సయ్యద్ రవూఫ్, మహమ్మద్ సర్దార్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.. సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో తాడిపత్రి గ్రామంలో అక్రమంగా తెల్ల రాయి(తెల్ల బంగా రం) ప్రభుత్వం అనుమతులు లేకుండా వైసిపి నాయకులు నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లాకు చెందిన మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమక్షంలోనే అక్ర మంగా మైనింగ్‌లు అనుమతులు లేకుండా తవ్వుతూ ఉండడం దీనివల్ల ఆ ప్రాంతంలో నివసించే గిరిజనులు భయభ్రాంతులకు గురి అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. తాడిపత్రి గ్రామంలో అక్రమ మైనింగ్ లో కు వ్యతిరేకంగా మాజీ మంత్రి తెలుగుదేశం పోలీస్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత మూడు రోజులుగా నిరసన దీక్ష చేపట్టిన అధికారులు కనీసం స్పందించకపోవడం ఆ ప్రాంతంలో వందలాది ప్రోక్లైన్లు అత్యంత ప్రమాదకరమైనటువంటి ప్రేలును పదార్థాలతో మైనింగ్ త్రోపకాలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలో నివసించే గిరిజనులు ఈ మైనింగ్ త్రవ్వకాలకు సంబంధించి ప్రేలుడు పదార్థాల వలన తమ ఇళ్ళ పైన రాళ్లు పడుతున్నాయని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకుని పోగా దానిపై మంత్రి స్పందించకపోగా మీరు వెంటనే అక్కడ నుంచి ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని వారిని బెదిరించడం చూస్తుంటే ప్రభుత్వం ఏ విధంగా ప్రజాధనాన్ని ప్రభుత్వం కొల్లగొడుతుందో అర్థమవుతుందని దామా అంకయ్యఅన్నారు. రోజుకి 4000 కోట్ల రూపాయల విలువగల తెల్లరాయి అక్రమంగా రవాణా జరుగుతుందని దీనివలన ప్రభుత్వానికి రావలసినటువంటి పన్నులు చెల్లించుటలేదు పైగా అసలు త్రవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు కానీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలలో రాష్ట్రంలో ఇది ఒక భాగంగా తెలుస్తోంది అని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మంత్రి అయిన కాకాని గోవర్ధన్ రెడ్డి ఈ విషయంపై స్పందిస్తూ తక్షణం ఈ అక్రమాలపై ఒక ప్రకటన చేసి ఇందులో ఎవరెవరైతే ప్రభుత్వం రావలసినటువంటి ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు. వారందరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేపట్టినటువంటి ఈ నిరసన కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని ఈ పోరాటానికి పూర్తిగా తమ పార్టీ అండదండలు అందిస్తుందని అంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ షాన్వాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమమైనింగ్‌తో వందలకోట్లదోపిడీ

తెలుగుదేశం పార్టీ నేతలు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అక్రమ మైనింగ్ పూర్తిగా వైసీపీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుంది.అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకుంటే హర్షిస్తాం...చర్యలు తీసుకోకుంటే డీడీ వ్యాఖ్యల పై హై కోర్టు ను ఆశ్రయిస్తాం. అని తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు అన్నారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజక వర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్కు నిరసనగా జిల్లా టీడీపీ నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. సర్వేపల్లి లో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను నిరసిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న నిరసన దీక్ష తెలిసి కూడా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారని ధ్వజమెత్తారు.జే సీ సమక్షంలో మైనింగ్ డీడీ సర్వేపల్లి లో జరుగుతుందేది అక్రమ మైనింగె నని స్పష్టం చేసినట్లు మీడియా కి తెలిపారు. అక్రమ మైనింగ్ తో వందల కోట్ల దోపిడీ జరుగుతుందని, మైనింగ్ స్థలంలో భారీ పేలుడు పదార్థాలు,40కుపైగాజేసీబీలుఉన్నాయన్నారు.పూర్తిగా వైసీపీ నాయకుల కన్నుసన్నల్లోనే అక్రమ మైనింగ్ జరుగుతుందని, అధికారులు పోలీసులు పట్టుకోవాల్సిన వాటిని మేము పట్టుకుని చూపించినా అధికారులలో చలనం లేకపోవడం దుర్మార్గంఅనిఅవేదన వ్యక్తం చేశారు..డీడీ మైనింగ్ వారు రేపటిలోగా చర్యలు తీసుకుంటామని తెలిపారని చర్యలు తీసుకోకపోతే పోరాటం ఆగదని తెలిపారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూసహజ సంపదలను వైసీపీనేతలుస్మగ్లింగ్ చేస్తూ,వందల కోట్లప్రజా ధనాన్ని కొల్లకొడుతున్నారని విమర్శించారు.సర్వేపల్లినియోజవర్గం లోక్వారీ ఓనర్ ను సైతం బెదిరించి బరితెగించి అక్రమ మైనింగ్ చేస్తుంటే అధికారులలో చలనం లేదని అన్నారు. సోమిరెడ్డి నిరసనకు మద్దతుగా అబ్దుల్

2లో

గ్రామీణ ప్రజల అభీష్టమే ప్రభుత్వ లక్ష్యం-మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

మన్నారు. సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, తాగునీరు, సాగునీరువసతి వంటి మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున కల్పిస్తున్నామన్నారు. ఒకపక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తున్నామన్నారు. అలాగే గ్రామాల్లో రైతులు తమ ధాన్యం నిల్వలను వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచుకునేందుకు బహుళార్థ సాధక ప్రయోజనం గల వ్యవసాయ గోడౌన్లను నిర్మించి ప్రారంభిస్తున్నామన్నారు. అన్నదాతకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నామని, ఈ క్రాప్ బుకింగ్ ఆధారంగా ఇన్సూరెన్స్ అందజేస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు ఆ సీజన్లోనే పంట వేసేలా సబ్సిడీపై వరి విత్తనాలు, నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు.అన్నదాతకు అన్ని విధాల అండగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శేషమ్మ, తాసిల్దార్ లావణ్య,ఎంపీడీవో ప్రత్యూష, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమమైనింగ్‌తో వందలకోట్లదోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

అజీజ్ నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ ను కలిశామని, జాయింట్ కలెక్టర్ సమక్షంలో అబ్దుల్ అజీజ్ ప్రశ్నలకు సమాధానంగా అక్రమ మైనింగేనని మైనింగ్ డీడీ తెలిపారని అన్నారు. మైనింగ్ డీడీ చర్యలుతీసుకుంటామని తెలిపారని, చర్యలు తీసుకుంటే హర్షిస్తామని, చర్యలు తీసుకోకుంటే డీడీ అక్రమ మైనింగే నని చెప్పిన వీడియోలతో హైకోర్టును ఆశ్రయిస్తామని, జిల్లా స్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇంఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోటంరెడి శ్రీనివాసులురెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రాజా నాయుడు, జెన్నీ రమణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, చెముకుల కృష్ణ చైతన్య, భూలక్ష్మి, అమ్రుల్లా, దర్శి హరి కృష్ణ, సుబ్రహ్మణ్యం,వెంకటశేషు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి మృతి

విశాలాంధ్ర - కావలి : మాజీ ఏఎంసి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, రాజకీయ చాణక్యుడు గ్రంధి యానాది శెట్టి సోమవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయన హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, తెలుగుదేశం పార్టీ కావలి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తదితర ప్రముఖులు యానాదిశెట్టి భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంగళవారం ఉదయం 7 గంటలకు అంతిమ యాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లో ప్రజల సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా సుదీర్ఘ చర్చ కొనసాగింది మండల పరిషత్ అధ్యక్షురాలు పోను గోటి మౌనిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు ముఖ్యంగా పోలేని పాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర మాట్లాడుతూజగనన్న భూ సర్వేలో మా గ్రామంలో భూమికి రికార్డులకి వ్యత్యాసాన్ని సరిచేయడంలో రెవెన్యూ వాళ్లు విఫలమయ్యారని తాసిల్దార్ సుందరం అని నిలదీశారు మాట్లాడుతూ కలవల్ల నలపూరు పోలినేని పాలెం గ్రామాల సమస్యల గురించి ప్రస్తావించగా అధికారులు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు సమావేశంలో జడ్పిటిసి ఇంటూరి భారతి ఎంపీపీ మౌనిక మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం గ్రామాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని ప్రజలను వ్యాధులకు దూరంగా ఉంచాలని సూచించారు గుర్తించే పనులనువెనువెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మహీధర రెడ్డి సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తారని అన్నారు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రజల ఆరోగ్యం కోసం పార్టీ 25లక్షలు ఆరోగ్యశ్రీ అందించే విధంగా అందజేయనున్న ఆరోగ్యశ్రీ కార్డులు ప్రజలందరికీ అందాల ముందస్తు ప్రణాళికతో అందజేయాలని సూచించారు ప్రజల సమస్యల పరిష్కారమే మన అందరి బాధ్యతని అన్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో రఫీ కహమ్మద్ తాసిల్దార్ సుందరమ్మ వీర ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామాల వారిగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి సమావేశంలో వివరించారు సమవేశంలో సర్పంచులు %జు%.సతీష్ .డేగ. వెంకటేశ్వర్లు చెన్నే బోయిన ఓబుల్ కొండయ్యఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర సవిడబోయిన యానాది వైసీపీ నాయకులు పరిటాల వీరాస్వామి అనుమోలు వెంకటేశ్వర్లు ఇంటూరి హరిబాబు వడ్లమూడి నరసయ్యతదితరులు పాల్గొన్నారు

భూగర్భ జలాల కాలుష్యంపై స్పందించండి

రాజ్యసభలో బీద మస్తాన్ రావు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభలో భూగర్భ జలాల కాలుష్యంపై బీద మస్తాన్ రావు సూటిగా ప్రశ్నించారు. పారిశ్రామిక కార్యకలాపాల ఫలితంగా విస్తృతంగా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. అలా అయితే, పారిశ్రామిక కార్యకలాపాల కారణంగా భూగర్భజలాలు కలుషితం కాకుండా ఉండేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలన్నారు. అధిక భూగర్భ జల కాలుష్యం ఉన్న ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్ కింద మరిన్ని నిధులు అందించడాన్ని ప్రభుత్వం పరిగణించిందా, అలా అయితే, దానివివరాలు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి? దీనిపై స్పందించిన జల శక్తి మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి బిశ్వేశ్వర టుడు సమాధానమిస్తూ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ప్రతి సంవత్సరం భూగర్భ జలాల నాణ్యత డేటాను బావుల మరియు భూగర్భ జలాలపై ప్రత్యేక అధ్యయనాలను నిర్వహించి సమాచారాన్ని తయారు చేయడమే కాక, దేశవ్యాప్త పర్యవేక్షణ చేస్తుందని తెలిపారు.నేషనల్ వాటర్ క్వాలిటీ ప్రోగ్రామ్ కింద సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా 1,233 ప్రదేశాలలో భూగర్భజలాల నాణ్యతను పర్యవేక్షించడం ద్వారాపారిశ్రామిక డిశ్చార్జెస్ కాలుష్యాన్ని నియంత్రిస్తుందని, ఈ పర్యవేక్షణ కార్యకలాపాల ద్వారా రూపొందించబడిన డేటా దేశంలో అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు సాధారణంగా త్రాగడానికి మరియు వివిధ వినియోగానికి అనుకూలంగా ఉన్నాయా లేవా అని సూచిస్తుందని తెలిపారు. పరిమితికి మించి వివిధ రసాయన భాగాలను కలిగిఉన్నభూగర్భజలాలుఅనేక రాష్ట్రాల్లో ఉన్నాయని తాగునీటి వినియోగానికి వీలు కాని స్థాయిలో ఉన్నాయని గుర్తించారు.నీరురాష్ట్రానికి సంబంధించినది అంశమని, దాని నాణ్యతతో సహా నీటి నిర్వహణపై చొరవలు ప్రధానంగా రాష్ట్రాల బాధ్యత అనిబీ అయితే, భూగర్భ జలాల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వంఅనేక చర్యలు తీసుకుందని చెప్పారు.దేశంలో కాలుష్యం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు కలిసి నియంత్రణ కమిటీలు నీటి చట్టం, 1974 పర్యావరణ చట్టం, 1986 నిబంధనలను అమలు చేస్తున్నాయిని తెలిపారు.నీటిలో కాలుష్యాన్నినిరోధించడానికి నియంత్రించడానికి సీపీసీబీ అనేక చర్యలు తీసుకున్నాయని చెప్పారు. సురక్షితమైన నీరు ఉంటే భూగర్భ జల కాలుష్యం ప్రతికూల ప్రభావాలను చాలావరకు పరిష్కరించవచ్చని,రాష్ట్రాలు,యూటీల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నుఆగస్టు,2019 నుండి అమలు జరుపుతున్నదని, ప్రతి ఒక్కరికి నిర్ణీత నాణ్యతతో త్రాగడానికి కుళాయి నీటి సరఫరాను 2024 నాటికి గ్రామీణ కుటుంబాలకు అందించడానికి దేశంలోని రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర గ్రాంట్స్-ఇన్- ఎయిడ్‌ను కేటాయిస్తున్నదని చెప్పారు. రసాయన కలుషితాల వల్ల ప్రభావితమైన ఆవాసాలలో నివసించే జనాభాకు 10% వెయిటేజీ ఇవ్వబడుతుందని జల శక్తి మంత్రిత్వ శాఖలో రాష్ట్రమంత్రి బిశ్వేశ్వర టుడు తెలిపారు.

గ్రంధియానాదిశెట్టిమరణంతీవ్ర బాధాకరం: బీదరవిచంద్ర

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ గ్రంథి యానాది శెట్టి మృతి తీవ్రంగా బాధించింది.మునిసిపల్ వైస్ ఛైర్మన్ గా, ఛైర్మన్ గా కావలి పట్టణ అభివృద్ధికి గ్రంథి యానాది శెట్టి చేసిన సేవలు ఎనలేనివి.కావలి మార్కెటింగ్ యార్డు చైర్మన్ గా గ్రంథి యానాది శెట్టి చేసిన సేవలు మరువలేనివి... ఆయన పనితీరు నేటి తరానికి సదా ఆదర్శనీయం, ఆచరణీయం.ఆర్యవైశ్య నాయకుడిగా,ప్రజానాయకుడిగా కావలిపట్టణ రాజకీయాల్లో గ్రంథి యానాదిశెట్టిచెరగనిముద్ర వేశారు. మంచిమనసు పదిమందికిసాయపడాలన్నగుణంగ్రంథియానాదిశెట్టిసొంతం.ఆయనమృతితోఓఆత్మీయుడిని కోల్పోయాను.గ్రంథి యానాది శెట్టి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారికుటుంబసభ్యులకుఆభగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలనిప్రార్థిస్తున్నాను.

ఆట పోటీలకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక శ్రీ మేకపాటి గౌతంరెడ్డి కళాశాల విద్యార్థిని విద్యార్థులు కర్నూలు జిల్లా మహానంది లోని వ్యవసాయ కళాశాలలో జరుగునున్న విశ్వవిద్యాలయం స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు సోమవారం విద్యార్థులు వెళ్లారని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి గోపికృష్ణ తెలిపారు కళాశాలకు చెందిన 29 మంది విద్యార్థులు ఆట పోటీలకు ఎంపికైనారని వారు బృందంగా కలిసి వెళ్లారు ఈనెల 19 నుంచి 21 వరకు విశ్వవిద్యాలయం స్థాయిలో ఆటలు పోటీలు జరుగనున్నాయి మూడవ దశ క్రీడల్లో భాగంగా క్రీడలు ఆటలు సాంస్కృతిక సాహిత్య విభాగాల్లో పాల్గొనేందుకు 29 మంది విద్యార్థుల బంధంతో కళాశాల మొక్కల శరీర ధర్మశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టీ రాఘవేంద్ర కళాశాల వ్యాయామ సంచాలకులు వి రమణ ఆధ్వర్యంలో విద్యార్థులు వెళ్లారు ఆటల పోటీల్లో పాల్గొన్న పోతున్న విద్యార్థులకు కళాశాల కళాశాల విభాగతిపతులు విద్యార్థులకు దుస్తులు షూస్ క్యాప్ లు బహుకరించారు అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు .

యువగళం పాదయాత్ర సభను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - ఉలవపాడు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా జరుగుతున్న బుధవారం 20వ తేదీ విజయనగరం జిల్లాలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో మండల సమావేశం సోమవారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర ముగింపు సభకు తరలి వెళ్లాలని మండల స్థాయి సమావేశంలో నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో అంచు పోగు వాసు, పొలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, చింతల సింగయ్య, దార్ల మల్లికార్జున, దార్ల యలమందమ్మ, సన్నిబోయిన ప్రభావతి, బెల్లంకొండ రవీంద్ర, ఎస్ కే బాజీ, బత్తిన రమేష్, అమ్మనబ్రోలు మాధవ, అమ్మనబ్రోలు శ్రీనివాసులు, గంటా కృష్ణ, వేటగిరి ప్రసాదు, నగళ్ల హరిబాబు, కాటంగారి బాలమురళి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత :ఆర్డీఓ మధులత

విశాలాంధ్ర-ఆత్మకూరు: డివిజన్ పరిధిలో భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఆ మేరకు సత్వర పరిష్కారం చేస్తున్నట్లు ఆత్మకూరు ఆర్డీఓ కె మధులత అన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఏఎస్పేట, అనంతసాగరం మండలాలకు చెందిన పలువురు భూ సమస్యలపై ఆమెకు ఆర్జీలు అందజేశారు. పరిశీలించిన ఆమె సంబంధిత తహశీల్దార్లతో ఫోన్లో సమస్య పరిష్కారానికి పలు ఆదేశాలు జారీ చేశారు. సమస్యను మండల స్థాయిలోనే పరిష్కరించాలని అకక్కడ పరిష్కారానికి నోచుకోకపోతే తన కార్యాలయానికి పంపాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సుబద్ర, డీటీ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి -అంగన్ వాడీల వినతి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను సహృదయంతో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆత్మకూరు ఆర్డీఓ కె మధులతకు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ సీపీఎం, కేవీపీఎస్, రైతు కూలీ సంఘం తదితర యూనియన్లతో కలిసి సోమవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఆర్డీఓకు చేరవేయాలని వినతి పత్రం అందజేశారు. పలు పార్టీలు వీరికి సంఘీభావం వ్యక్తం చేశారు.

ఈవీఎంల పరిశీలన

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఈవీఎంలపై (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని స్వయంగా ఈవీఎంలను పరిశీలించవచ్చునని ఆర్డీఓ కార్యాలయ ఎన్నికల ప్రత్యేక డిప్యూటీ తహాశీల్దారు సుప్రభ అన్నారు. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఈవీఎంల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన పలువురికి ఈవీఎంల గురించి వివరించి స్వయంగా వారిచే ఈవీఎంలను ఆపరేట్ చేయించారు. పలు అనుమానాలను నివృత్తి చేశారు. డీటీ సుప్రభ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంలను అన్ని స్థాయిల్లో క్షుణ్ణంగా పరిశీలన చేసి ప్రజల అనుమానాలు నివృత్తి అయ్యేలా చేస్తున్నామన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని త్వరలో సమ్మె చేయనున్నట్లు ఆ మేరకు సమ్మె నోటీసును ఎంఈఓలకు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఆ ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆత్మకూరు ఎంఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీఆర్ఎంటీలు, ఎంఆర్పీలు కలిసి ఎంఈఓ షేక్ నజీర్ బాషాకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. త్వరలో సమ్మెలోకి వెళ్లనున్నట్లు వారు తెలిపారు.

టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ఇవిశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ప్రకాశంజిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన 220 మంది పాస్టర్లకు, ఇంటూరి నాగేశ్వరరావు బట్టలు పంపిణీ చేశారు. అంతకుముందు నేతలందరూ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేక్ కట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ తరపున ఇంటూరి నాగేశ్వరరావు గెలవాలంటూ పాస్టర్లు దైవప్రార్థన చేసి దీవించారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులందరూ నాగేశ్వరరావు గెలుపుకు సహకరించాలని ఎరిక్షన్ బాబు కోరారు. నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ దేవ ప్రసన్న, టౌన్ చర్చ్ పాస్టర్ గద్దం జాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు వల్లేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మి నరసింహం, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లపాలెంలో ఉచిత వైద్య సేవలు

16

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని గొల్లపాలెంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా సోమవారం ఉచితంగ వైద్య సేవలు గ్రామ ప్రజలకు అందజేశారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 209 రోజుల నుంచి అన్ని గ్రామాలలో వివిధ రుగ్మతులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అదే గ్రామంలో పట్టణంలోని గొల్లపాలెంలో 126 మందిని ఆరోగ్య రథం డాక్టర్లు పరీక్షించి అవసరమైన వారికి ఈసీజీ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కాకర్ల సురేష్ను అభినందనలతో ముంచేత్తారు. కార్పొరేట్ స్థాయి వైద్యం తమ ఇంటి ముందు ఉచితంగా అందిస్తున్న కాకర్ల సురేష్ సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. మొదటిసారిగా నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉన్నానని భరోసా ఇస్తున్న ఏకైక నాయకుడు కాకర్ల సురేష్ అని పలువురు తెలిపారు ఈ కార్యక్రమంలో కాకర్ల అభిమానులు ట్రస్ట్ ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం..తల్లీ బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ఓబులాయపల్లి కి చెందిన పెంచలమ్మ పురిటి నొప్పులతో భర్త చెంచయ్య 108 కు ఫోన్ చేయగా రాపూరు 108 వాహనంలో ఓబులాయ పల్లి నుండి రాపూరు వస్తుండ గా మార్గం మధ్యలో కొత్త గుం డవోలు వద్ద మగ బిడ్డకి జన్మని చ్చిందని తల్లి బిడ్డ క్షేమం అని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని 108 సిబ్బంది తెలియజేసార ఆమె భర్త చెంచయ్య మరియు కుటుంబ సభ్యులు108 వాహనసిబ్బంది ఈఎంటి: బాబురావు,పైలట్: అబ్దుల్ ఖాదర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

మస్తాన్ యాదవ్ పల్లె పలకరింపు ఆరంభం-తుమ్మల పల్లి

విశాలాంధ్ర-రాపూరు:వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పా ర్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ పల్లె పలకరింపు కార్య క్రమంతో వివిధ మండలాలు తిరుగుతున్నారని రాపూరు తెలుగు దేశం పార్టీ మండల నాయకులు రాపూరు స్థానికు లు తుమ్మల పల్లి మధుసూధన్ రావు అద్వార్యాన నిర్వహించ డంజరిగింది. ఈ సందర్భంగా తుమ్మల పల్లి మాటా డుతు రాపూరు మండలంలో సోమవా రం నుండి ప్రారంభిం చారు, 200 మంది కార్యకర్తలతో ఘన స్వాగతం పలకడం జరిగిందని, యువత బైకులపై ర్యాలీగా కే రింతలు వేస్తూ తెలుగుదేశం నినాదాలతో రాపూరమ్మ తల్లి ఆలయం,శిరిడీ సాయిబాబా మందిరం దగ్గర ఘనంగా పూ జలు మస్తాన్ యాదవ్ తో నిర్వ హించడం జరిగిందని, అనం తరం మసీదుపేట గ్రామం మరి యు ఎస్సీ, ఎస్టీ కాలనీలో పల్లె పలకరింపు కార్యక్రమంలో డాక్టర్ మస్తాన్ యాదవ్ తో ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాన్నిఅందించి, వైసిపి ప్రభుత్వంపై విసిగి పోయిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ అవసరం ఎంతైనా ఉందని చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేయడమే మన లక్ష్యం అని అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలి య జేస్తూ ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారని తుమ్మల పల్లి మధుసూధన రావు తెలియజె సారు. ఈ కార్యక్రమంలో గంగో టి ఆనంద్,బాద్షా అలియాస్ వెంకటేష్,ఎస్ కె ఖాదర్బాషా, నజీర్,అల్లంరాఘవయ్య,ఎం కృష్ణయ్య,కలువాయి మండలం నాయకులు,వెంకటగిరి మండ లం నాయకులు, పార్టీ అభిమా నులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం అందజేత

విశాలాంధ్ర -మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు చంద్రమౌళి నగర్లో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని ఆదేశాల మేరకు వరద బాధితులకు సోమవారం సాయం అందించారు. 2500 రూపాయలు నగదుతో పాటు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ మిచ్చంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు తుఫాన్ సాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనిదిగా సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సర్వేపల్లి లో కాకాని గోవర్ధన్ రెడ్డి మరల గెలిచేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ,చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, సుధాకర్ రెడ్డి ,మహేంద్ర వర్మ ,మజుందర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆఫీస్ ముందు అంగన్వాడీల బైఠాయింపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత ఏడు రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ,చర్చలలో తమకు సరైన హామీ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద కందుకూరు అర్బన్, కందుకూరు రూరల్, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు, గుడ్లూరు,వరికుంటపాడు మండలాలకు చెందిన అంగనవాడి వర్కర్లు, హెల్పర్లు సుమారు 600 మందిఈరోజు సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసించారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మె ఏడు రోజుల నుండి చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నినదించారు. అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జీ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవిబి కుమార్,ఎస్.ఏ.గౌస్ తోపాటు అంగన్వాడి లీడర్లు ఆర్.సరస్వతి, వాకా.లతా రెడ్డి, ప్రభావతి తదితరులు మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి, తమ సమస్యలను వివరించారు. అనంతరం పట్టణంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద నుండి ఓవి రోడ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, పామూరు రోడ్, ప్రభుత్వ హాస్పిటల్ మీదగా బైపాస్ రోడ్, సుందరయ్య భవన్, అంకమ్మ గుడి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీలో వారం రోజుల నుండి విధులకు హాజరు కాకుండా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమైన డిమాండ్లపై చర్చించాలన్నారు.

సర్వశిక్ష, అంగన్వాడీ ఉద్యోగులకు ఎస్టీయూ అండ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సర్వ శిక్ష, అంగన్వాడీ ఉద్యోగులకు ఎస్టీయూ సంఘం అండగా ఉంటుందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ తెలిపారు. ఎస్టియు 77వ కందుకూరు ప్రాంతీయ కౌన్సిల్ సమావేశాలు గద్దగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా గంటా మోహన్ మాట్లాడుతూ ఉద్యమ శిక్షణా తరగతులు ద్వారా సంఘాన్ని బలోపేతం చేయవచ్చునన్నారు. రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ నాలుగు మండలాలలో ఎన్నికయ్యే నాయకత్వం పటిష్టంగా ఉండాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత విలువైందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనలో సిపిఐ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్టియు మండల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా పి కిష్టయ్య, ఎన్నికల పరిశీలకులుగా వై.అశోక్ బాబు వ్యవహరించారు. కందుకూరు మండల అధ్యక్షులుగా ఎస్.కె ఆరిఫ్, గల్లా వెంకట్రావు, ఆర్థిక కార్యదర్శిగా భూమా శీను ఎన్నికైనారు. నేతి వారి పాలెం మండల అధ్యక్షులుగా కేపీ జాన్సన్, ఎస్కే బాబు, చిన్నయ్య ఎన్నికయ్యారు. గుడ్లూరు మండలం అధ్యక్షులుగా పి మునస్వామి, ప్రధాన కార్యదర్శిగా జి శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శిగా కే వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. లింగసముద్రం మండలం అధ్యక్షులుగా చాట్ల ప్రదీప్ రాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం.రామయ్య, ఆర్థిక కార్యదర్శిగా వై విజయకుమార్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఆదినారాయణ, వి.మురళి, అవిబుల్లా, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ యన్. మాల్యాద్రి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్, వివిధ మండలాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా కందుకూరు కరెంట్ ఆఫీస్ దగ్గర జె పద్మ జనార్ధన రెడ్డి చైర్మన్ ఏపీ సిపిడిసిఎల్ ఆదేశాల తో కె వి హెచ్. సత్యనారాయణ ఏఈ ఒంగోలు ఆదేశాల మేరకు ర్యాలీ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి వచ్చి జెండా ఊపి ర్యాలీను ప్రారంభించారు. మనకున్న విద్యుత్తును దుబారా ఖర్చు చేయకుండా జాగ్రత్తగా పొదుపుగా వినియోగించుకోవాలని విద్యుత్ ఆవశ్యకత ఎంతైనా ఉంది శాసనసభ సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరయ్య డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుగంధర్ విజయబాబు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ వెంకటరామయ్య అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు టౌన్ ఏ ఈ నరసింహం మరియు కందుకూరు డివిజనల్ సిబ్బంది అకౌంట్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఆనంను మర్యాద పూర్వకంగా కలసిన మైనారిటీ నేత

విశాలాంధ్ర - రాపూరు : నెల్లూరు లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామ నారాయణ రెడ్డిని ఆయన నివాసంలో రాపూరు మాజీ వైస్ సర్పంచ్, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

నిరుద్యోగుల వయో పరిమితిని పెంచాలి

విద్యార్థి,యువజన సంఘాల డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 50 వేల టీచర్ పోస్టులను భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్విడుదలచేయకపోవడంతో చాలామందినిరుద్యోగులు వయసు పెరిగిఉద్యోగఅవకాశాలుకోల్పోతున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుంటే ఏ సమస్య వచ్చేది కాదని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగుల విషయంలో మాట తప్పారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రూప్ 1,2 ఉద్యోగాల పోస్టులను పెంచి రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన కోరారు, అదే విధంగా మెగాడీఎస్ ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న

50,000 టీచర్ పోస్టులను భర్తీ చేసే ప్రణాళికలు తయారు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు చేయకుండానే జీతాలా ?

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత కమ్యూనిస్టు పార్టీ,ఆమ్ఆద్మీ పార్టీల ఆధ్వర్యములో సోమవారం కమీషనర్ వికాస్ మర్మత్‌ను కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్ర బాబు మాట్లాడుతూ నెల్లూరు నగర మునిసిపల్ కార్పొరేషన్‌లో సుమారు 700మంది ఉద్యోగులు వివిధ విభాగాల నందు పనిచేస్తున్నారు. దాదాపు వీరిలో 70 మంది ఉద్యోగులు పనిచేయకుండానే నెల నెల జీతాలు తీసుకుంటున్నారని ఈ విషయం మీద విచారణ జరపాలన్నారు. కొందరు అధికారుల ప్రత్యేక చొరవతోనే ఇది జరుగుతుందన్నారు. గతంలో ఇదేవిధంగా ఉంటే అప్పటి కమీషనర్ విచారణకు ఆదేశించగా నేటి వరకు విచారణ రిపోర్టు బయట పెట్టక పోగా,పొరుగు సేవల ఉద్యోగులు వివరాలను తెలిపే ఫైళ్లు కూడా మాయం చేశారన్నారు. వ్యక్తిగత పనులు చేసుకుంటూ కార్పొరేషన్ లో జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులను కమీషనర్ గుర్తించి వారిమీద శాఖా పరమైన చర్యలు తీసు కోవాలన్నారు.ఈ విషయం మీద త్వరలో వివిధ రూపాలలో ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ రూరల్ నియోజక వర్గ అధ్యక్షులు సంజయ్ కుమార్ , సిపిఐ నాయకులు పిలీలామోహన్, షేక్.ముక్తియార్, అక్బర్,రియాజ్, ముక్తియార్, తదితరులు పాల్గొన్నారు.

విక్షిత్ భారత్ సంకల్పయాత్ర విజయవంతంచేయండి- ఎంపీడీవో వెంకట సుబ్బారావు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం మండలస్థాయిఅధికారులతో బ్యాంకుబ్రాంచ్ మేనేజర్లు, ఎల్పిజి గ్యాస్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులతో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్రప్రభుత్వ పథకాలగురించి ప్రజలకు అవగాహనకల్పించాలని తెలిపారు అదేవిధంగా గ్రామాలలోనికి ప్రచార రథంవచ్చునపుడు అవసరమైన ఏర్పాటు చేయవలసిందిగాసంబదితఅధికారులనుకోరారు.ప్రచార శకటం వచ్చినప్పుడుప్రజలకు అవగాహనకల్పించాలన్నారు.

అంగన్వాడీల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలి

- సంఘీభావం తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - కావలి : అంగన్వాడీల న్యాయ సమ్మతమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు సోమవారం డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన అంగన్వాడీలకు సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బలిజేపల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అంగన్యాడిలకు వేతనాలు పెంచి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం అయినా వారికి ఇచ్చిన హామీని అమలు చేయకుండా, మాట తప్పి మెసం చేస్తున్నారన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.1000లు పెంచి అంగన్వాడీలకు వేతనం ఇస్తామన్నారని, మాట తప్పను మడమ తిప్పను అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు. తెలంగాణలో అంగన్వాడీల వేతనం రూ.18 వేలు చేస్తూ జీవో జారీ చేసిందని అధికారం చేపట్టిన గత నాలుగున్నర ఏళ్లలో అంగన్వాడీల కోర్కెలను విస్మరించడం దుర్మార్గమని, సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా తుంగలో తొక్కి తీసుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై చర్యలు చేపట్టాలనుకోవడం దుర్మార్గం అన్నారు. కనీసం తెలంగాణలో మాదిరిగా అంగన్వాడీల జీతాల్ని పెంపుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ లను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు రహెనా బేగం, సిఐటియు నాయకులు పి పెంచలయ్య, రైతు సంఘం నాయకులు తాళ్ళూరు మాల్యాద్రి, ఆడపాల సురేష్, అంగన్యాడీలు పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై సభ్యుల ఆగ్రహం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఎంపీపీ వాయిల మస్తానమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల తీరుపై గత సమావేశంలో అడిగిన ప్రశ్నలపై సమాధానం అందించిని అధికారుల పై సభ్యులు ప్రశ్నించారు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు మాట్లాడుతూన్న సమయం లో వైస్ ఎంపీపీ ఫజులు మాట్లాడుతూ జగనన్న లేఔట్ గృహ నిర్మాణానికి సాధ్యం కాదని తెలిపిన మీరు ఏమి చర్యలు తీసుకున్నారు అని అడగగా తమ నివేదిక తసీల్దార్ పంపామని తెలిపారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారులను చాగోళ్ళు సర్పంచ్ లేళ్లపల్లి లలిత చంద్రశేఖర్ కృష్ణాపురం లో పెన్డింగ్‌లో తూము నిర్మించక పోతే చాగోళ్ళు చెరువుకు నీరు చేరటంలో ఇబ్బంది జరుగుతుందని త్వరగా పూర్తి చేయాలని కోరారు.అలాగే ఫారెస్ట్, ఆర్టీసీ తదితర శాఖ వల్ల ప్రజలకు ఏర్పడుతున్న సమస్యలపై ఆరా తీశారు.పలు సార్లు సమావేశానికి హాజరు కానీ అధికారులను గుర్తించి ఈసారి జరిగే సమావేశానికి హాజరయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చెంచమ్మ, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ఉచితంగా దానామృతం

విశాలాంధ్ర-ముత్తుకూరు : తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా దానామృతాన్ని అందజేస్తుందని ముసునూరు వారి పాలెం పశు వైద్యులు గోవర్ధన్ తెలిపారు. సోమవారం మండలంలోని ముసునూరి వారి పాలెం పశు వైద్యశాలలో ముసునూరు వారి పాలెం సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి, పైన పురం సర్పంచ్ కావలి విజయకుమార్ లు రైతులకు దానామృతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పశు వైద్యులు గోవర్ధన్ మాట్లాడుతూ మీచాంగ్ తుఫాన్ కారణంగా రైతులు పశువులకు దానా లేక అనేక ఇబ్బందులు పడ్డారన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ దానమృతాన్ని పశుపోషకులకు ఉచితంగాఅందజేస్తుందన్నారు. పంచాయతీకి టన్ను చొప్పున 40 25 కేజీల బ్యాగులు వచ్చాయని, అవసరమైన రైతులకు మాత్రమే అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దానామృతంలో పచ్చి గడ్డి, ఎండు గడ్డి, మిగిలిన మినరల్స్ తో కలిపి ఈ దానామృతాన్ని తయారు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క పశువుకు రోజుకు రెండు లేదా మూడు కేజీలు మాత్రమే ఆహారంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందువల్ల పశువుల్లో పాల దిగుబడి పెరగడమే కాకుండా, పాలలోవెన్న శాతం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అలాగే రైతులకు సబ్సిడీపై ఇంకా ఎక్కువ కావాలంటే దానామృతాన్ని ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి సచివాలయ పశుసంవర్ధక సహాయకురాలు కల్పన, రైతులు పాల్గొన్నారు.

పల్లెల్లో చిట్కా మంత్రమా...మూఢనమ్మకమా?

విశాలాంధ్ర- మనుబోలు : పల్లెలో మూఢనమ్మకాలు మంత్రాలు తంత్రాలు తాయతులు..తత్తంగాలు సర్వసాధారణమే. దాటింపులు. నేల పాటు తాయత్తులు. దిష్టి తీయడం. వేపాకుతో మంద వేయడం చేస్తూనే ఉన్నారు. పాతకాలం పద్ధతులు ఇంకా కొనసాగుతున్నాయి. వీటి గురించి మాట్లాడాలంటే పెద్ద తర్కమే ఉంది. సో ఇప్పుడు. ఇప్పటికి పల్లెల్లో పురాతన ప్రాచీన మంద వైద్యం కొనసాగడం విశేషం. ఇలాంటి పద్ధతులను జనవిజ్ఞాన వేదిక ఖండిస్తోంది. పల్లెల్లో మూఢనమ్మకాల పైన శాస్త్రీయ దృక్పథం ఉండాలని జనవిజ్ఞాన వేదిక ఇప్పటికే అనేక ఏళ్లకు అవగాహన కల్పిస్తూ వస్తోంది. ఇందు కోసం గ్రామాల్లో సదస్సులు సమావేశాలు నిర్వహించిచైతన్య పరుస్తోంది జన విజ్ఞాన వేదిక.డాక్టర్లు సైతం మందవైద్యం మంత్రాలను తీవ్రంగా ఖండిస్తారు.కానీ పల్లెల్లో మాత్రం మాకు నయం కావడమే ముఖ్యమని వాళ్ళ పద్ధతుల్లో వాళ్ళు ఉంటున్నారు. మంద చిట్క గ్రామాలలో ఇప్పటికీ కొనసాగుతోంది చాలా సంవత్సరాలుగా పురాతన ప్రాచీన మందవైద్యానికి పల్లెల్లో చాలాగుర్తింపు ఉంది. అందరూ ఈ మందను వేయలేరు. పిల్లలు దడుచుకుంటే సంధులు వస్తే ఈ మంద వేస్తారు.ఇందుకోసం మంద వేసే వ్యక్తి డబ్బులు తీసుకోడు ఆశించడు ఉచితంగానే చేస్తాడు. వేపాకు తో వేసిన మంద చిట్కాతో రెండు మూడు రోజుల్లో పిల్లల్లో మంచి రిజల్ట్ వస్తుంది.

ఇవి అంత గ్రామీణ ప్రాంతాల్లో సర్వసాధారణంగా జరిగే సహజమైన కార్యకలాపాలు. పెద్దోళ్ల కాలం నుండి ఈ పద్ధతులు కొనసాగుతున్నాయి. ఈ తరం వాళ్లు కూడా ఆ పద్ధతులు ఆచరించిన వాళ్లే. మన చిన్నతనంలో అనుభవించినచిట్కాలే.తాయత్తు తీసుకొని వచ్చేటప్పుడు మాట్లాడకుండాకడితే అది పనిచేస్తుంది.ఈ ప్రయత్నంలో మంద ఎలా వేస్తారు.మందవేసిన తర్వాత చిన్నపిల్లల్లో దడుచుకోవడం ఉలిక్కిపడడం వంటి వాటిని ఎలా పరిష్కారం అవుతాయో ప్రత్యక్షంగా మీరే చూడండి.పల్లెల్లోపాత పద్ధతులు ఇంకా కొనసాగుతాయని చూపించే ప్రయత్నంలో.... ఈ ప్రత్యేక కథనం.

చుక్కల భూముల నుండి విముక్తి కల్పించండి

విశాలాంధ్ర - కావలి : పట్టణం లోని కచ్చేరిమిట్టలో 1991బి సర్వే నంబర్ కింద ఉన్న ఇళ్లను, ఇళ్ల స్థలాలను చుక్కల భూముల నుండి తొలగించాలని ఆ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కావలి తహసీల్దార్ మాధవరెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం లోని అన్ని ప్రాంతాల్లో చుక్కల భూములను తొలగించారని తెలుపుతున్నారు. కానీ కచ్చేరిమిట్ట ప్రాంతంలో మాత్రం తొలగించ లేదన్నారు. గత 60 సంవత్సరాలుగా కచ్చేరిమిట్ట ప్రాంతంలో నివసిస్తున్నామని, గతంలో ఇళ్ళు, స్థలాలు రిజిస్ట్రేషన్‌లు అయ్యేవని, బ్యాంకు నుండి లోన్ పొంది గృహాలు నిర్మించు కోవడం కూడా జరిగిందన్నారు. ప్రస్తుతం చుక్కల భూముల జాబితాలో ఉండటం వలన ఆర్థిక ప్రయోజనం పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని సర్వే నంబర్లకు మినహాయింపు ఇచ్చిన విధంగా భూములకు విముక్తి కల్పించాలని కోరారు.